# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం 03 మే 2025

DIGITAL EDITION




## పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు

ప్రజా గొంతుక డెస్క్ పాత రేషన్‌కార్డుల్లో కొత్త సభ్యుల(యూనిట్) ఆమోద ప్రక్రియ ఆరంభమైంది. పౌర సరఫరాల శాఖ ఆన్‌లైన్ ద్వారా కొత్త సభ్యుల చేర్పుల కోసం అందిన దరఖాస్తులను పరిశీలిస్తూ ఒక్కొక్కటిగా ఆమోదిస్తోంది. ఇప్పటికే పెండింగ్ దరఖాస్తుల్లో సుమారు 20 శాతం మేర పరిష్కరించి మే నెల రేషన్ కోటా కూడా కేటాయించింది. మిగతా దరఖాస్తులను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు పౌర సరఫరాల శాఖ చర్యలు చేపట్టింది.అర్హుల పేర్లకు ఆమోదంపాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల ఆమోదం ప్రక్రియ కొనసాగుతోంది.

## అమరావతి ఒక నగరం
# కాదు.. ఒక శక్తి

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పున:ప్రారంభ పనులకు ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమరావతిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ చాలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని మోదీ అన్నారు. తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.."అమరావతి స్వప్నం సాకారమవుతోంది. చారిత్రక పరంపర, ప్రగతి రెండూ కలిపి పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్ రూపుదాల్చుతోంది. దుర్గాభవానీ కొలువైన ఈ భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. బౌద్ధ వారసత్వం, ప్రగతి కలగలిపిన ప్రాంతం ఇది. ఇప్పుడు నేను ఈ పుణ్యభూమిపై నిలబడి ఉన్నాను." అని తన ప్రసంగంలో వెల్లడించారు.



## ఇందిరమ్మ ఇళ్లు 600 చ.అడుగులు మించొద్దు:

ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ ఇళ్ళపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా ఇన్ ఛార్జి మంత్రుల ఆమోదం పొందాలన్నారు.దాంతో పాటూ ఇళ్లు విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలో 500 ఇళ్లు నిర్మించాలని స్పష్టం చేశారు. ఈ నెల 5 నుంచి 20 వరకు 28 మండలాల్లో భూభారతి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు





## కులగణన క్రెడిట్ రాహుల్ గాంధీదే

ప్రజా గొంతుక డెస్క్ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో కుల గణన నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8న గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపిందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బీసీ మంత్రులు, నేతలతో కలిసి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి ధన్యవాదాలు తెలిపామన్నారు.

## రైతన్న, నేతన్న ప్రభుత్వానికి రెండు కళ్ళు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని రైతన్నలు, నేతన్నలు ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటివని వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.భూదానోద్యమానికి నాంది పలికి, చేనేతకు ప్రపంచ ప్రసిద్ధి చెందిన భూదాన్ పోచంపల్లిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ (ఐఐహెచ్‌టీఐ) ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



## వంద పాకిస్థాన్‌లు వచ్చిన ఏమీ చేయలేరు..

ప్రజా గొంతుక డెస్క్ ఒక్క పాకిస్థాన్ కాదు.. వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను ఏమీ చేయలేరని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారు" అన్నారు.



## రెండు వందేభారత్ స్లీపర్లు

ప్రజా గొంతుకడెస్క్‌తెలుగురాష్ట్రాల రైల్వే వ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది సరి కొత్తటెక్నాలజీతో రూపు దిద్దుకుంటున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కేందుకు సిద్ధమయ్యాయి.తొలి విడతలో నే ఈ రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న వందేభారత్ రైళ్లకు ఆదరణ పెరుగుతోంది. దీంతో, దూరపు ప్రయాణాల కోసం వందేభారత్ స్లీపర్ ను కేటాయించాలని రెండు రాష్ట్రాల ఎంపీలు రైల్వే శాఖ పైన ఒత్తిడి పెంచుతున్నారు.

## కాంగ్రెస్‌పై మోడీ సెటైర్

ప్రజా గొంతుక డెస్క్ ఎంపీ శశిథరూర్ తన పక్కన నిలబడడంతో కొంత మందికి నిద్ర పట్టదని హస్తం పార్టీపై ప్రధాని మోడీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు



## మాద శంకర్ గౌడ్ ను పరామర్శించిన
# మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

వలిగొండ మే 2 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు మాద శంకర్ గౌడ్ అత్యవసర చికిత్స నిమిత్తం పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ చేరి చికిత్స అనంతరం మల్లాపూర్ లోని తన నివాసంలో ఉంటున్న మాద శంకర్ గౌడ్ ను మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, మల్లాపూర్ డివిజన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నెల్లుట్ల శ్రీనివాస్ గౌడ్, లంబు శీనన్న, బండి అశోక్ గౌడ్, మడిపడి అంజనేయులు, కోమల కుమార్, ధోని, జువ్వగాని శ్రీకాంత్ గౌడ్, పల్లె శంకర్ గౌడ్ .శ్రీకాంత్ యాదవ్, ఎర్రగుంట స్వామి, నాగయపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆచరించిన కుల గణనన విధానం..

–కేంద్ర ప్రభుత్వం అనుసరించడ పట్ల హర్షం వ్యక్తం చేసిన,
–జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2(ప్రజా గొంతుక):



దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ హర్షం వ్యక్తం చేశారు..ఈ సంద ర్భంగా సరితమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతుందని అభిప్రాయపడ్డారు.రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారనిపేర్కొన్నారు...దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారం భించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని,రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందనిగుర్తుచేశారు..సాధారణ జన గణనతో పాటు కుల వారిగా గణాంకాలను సేకరించాలనే నిర్ణ యం హర్షించదగిన విషయమని ఆమె అన్నారు.



# ప్రభుత్వం ఆదుకోవాలి

అధికారులకు మొరపెట్టుకున్న అర్చన భువనగిరి మే 2 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన ఓ మహిళ వితంతువు పరిస్థితి చూసి అధికారులు పట్టించుకోవాలని వేడుకుంది వివరాల్లోకి వెళితే వితంతు మహిళను ఆదుకోవాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ నాలాంటి వితంతువును భర్త చనిపోయి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ నేటి వరకు వితంతు పెన్షన్ కు నోచుకోలేదని ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ తాను ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నానని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోయిందని దయచేసి ఇప్పటికైనా అధికారులు నా బాధను అర్థం చేసుకొని ప్రభుత్వం ఇచ్చే వితంతువు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన అప్పం అర్చన . 33 సంవత్సరాలు. భర్త రామకృష్ణ అను మహిళా విలేకరుల సమావేశంలో దీనంగా వేడుకోవడం జరిగింది ఇప్పటికైనా అధికారులు న్యాయం చేసే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు రాపోలు నరసింహ. మీర్జా పజల్ బే గు. ఉన్న వెంకటేశం గోశిక చక్రపాణి భక్తుల సత్యం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ తెల్లం ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావునియోజకవర్గంలోని వివిధ మండలాల సంబంధించిన వారికి చెక్కుల పంపిణీ.సోమచంద్రశేఖర్ 16,000రూ,,లువెంకటాపురం.మండలం,రాజేంద్రప్రసాద్36,000రూ,,లువెంకటాపురం



మండలం,ఆదిలక్ష్మి 7,000రూ,,లు వాజేడు మండలం,తాటి వెంకటేశ్వర్లు22000రూ,,లుచర్ల మండలం,పవన్ 36,000రూ,,లు భద్రాచలం మండలాల వారికి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు , మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాశి వారి గూడెం గ్రామపంచాయతీలు
# నూతనంగాసిసిరోడ్డునిర్మాణం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: కాశివారిగూడెం :మే బీ02



నల్గొండ జిల్లా అనుముల మండలం గ్రామం కాశి వారి గూడెం గ్రామపంచాయతీలు నూతనంగా సిసి రోడ్డు నిర్మించడం జరుగుతున్నది శాసనసభ్యులు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జేవిరెడ్డి కృషితో రోడ్డు నిర్వహించడం జరుగుతున్నది గ్రామ పెద్దలు కుందూరు రాజేందర్ రెడ్డి, కాశి వారి గూడెం గ్రామ పెద్దలు సీనియర్ లీడర్ షేక్ చిన్న ఇమామ్, నల్గొండ జిల్లా తుర్కకాశ సంఘం ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, గ్రామ కార్యకర్తలు షేక్ లతీ ఫ్ శేఖర్ రంజాన్ షేక్ నాగ షేక్ ఖాసీం షేక్ సలీం షేక్ కరీం షేక్ లవర్ధన్ షేక్ కమాల్ సాబ్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐసీసీ పిసిసి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు...

ప్రజా గొంతుక డెస్క్( మే 2):



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం,నెలకు 6000/- రూ.పింఛన్ల పెంపు, వెంటనే అమలు చేసే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే ఉద్యమం, పోరాటాలకు మద్దతు కోసం పద్మశ్రీ మంద కృష్ణ తో సంఘాలు చర్చించడం జరిగింది.స్పందించిన మంద కృష్ణ అన్న వికలాంగులకు ఎల్లప్పుడూ మద్దతు ఇస్తానని, తప్పకుండా పోరాటంలో పాల్గొం టానని ఆయన హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు, వన్నెల అంజన రెడ్డి, అభిశ్రీ సంస్థ ఆవుల వెంకటేష్ విహెచ్పిఎస్ నాయకులు రాంబాబు, గోపాల్, ఏ ఐ డి ఆర్ ఎఫ్ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, నల్గొండ జిల్లాకు చెందిన శ్రీనులు తదితరులు పాల్గొన్నారు.

# శకుంతలమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించిన...

గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో ఆశ వర్కర్ శకుంతలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు... వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి, ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట,బాసు గోపాల్,శ్రీరాములు,డేవిడ్,సామెలు,మద్దిలేటి,బాసుబొజ్జయ్యనాయుడు,పొగాకు ఈరన్న,తిమ్మప్ప,నరసింహులు మరియు తదితరులు ఉన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధి హామీ ఉద్యోగుల నిరసన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మూడు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు. పెండింగ్ వేతనాలు చెల్లించి ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించాలని డిమాండ్.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నటువంటి ఉద్యోగులకు గడిచిన మూడు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణ భారం కావడంతో రాష్ట్ర జె ఏ సి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మధిర మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిన్న పెన్ డౌన్ చేయగా నేడు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలను మంజూరి చేసి ఉద్యోగులకు పే స్కేల్ ను త్వరగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బొల్లెద్దు విజయ్ కుమార్ రేలచర్ల అనిల్ కుమార్ వేల్పుల ముత్తయ్య, గుజ్జర్లపూడి శాంతయ్య, సుగ్గల గిరీష్, అదరం సుజాత లు పాల్గొన్నారు.

# ఉండవెల్లి మండలం ప్రగటూరు గ్రామంలో 18 గడ్డివాములు దగ్ధం...

బాధిత కుటుంబాలను పరామర్శించిన,-అల్లంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప మరియు వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (ప్రజాగొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఉండవెల్లి మండల కేంద్రంలోని ప్రగటూర్ గ్రామం లొ రైతూ లా 18 గడ్డివాములు కాళీ పోవడం జరిగింది 800 పివిసి పైప్ లూ కలిపోవడం జరిగింది ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేస్తూన్నారుమరియు 3 ఎద్దుల బండ్లు కళిపోవ డం జరిగింది చరవాణిలో అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని కోరారు తక్షణమే స్పందించి ఎమ్మార్వో ప్రభాకర్ మరియు ఆర్ ఐ ప్రగాటూరు గ్రామానికి రావడం జరిగింది అధికారులు పంచనామ చేసి బాధ్యులకు న్యాయం చేస్తా మని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమణ, రమేష్, మద్దిలేటిలు ఉన్నారు.

# వడ్ల కొనుగోలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం...

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శి స్తుండడంతో రైతులు నష్టపో తున్నారని బాసుహనుమంతు నాయుడుఅన్నారు. శుక్రవారం గట్టు మండలం కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి వడ్ల కొనుగోలుపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు గన్ని బ్యాగులు లేక ఇబ్బంది పడుతు న్నారనిఅ న్నారు...అలానే మొన్న కురిసిన అకాల వర్షానికి ధాన్యం 50% తడిసి ముద్దయింది అని తెలిపారు.అకాల వర్షాలు,వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి ఉందన్నారు. గతేడాది వానకాలంలో 1.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నదని విమర్శించారు.కాంగ్రెస్‌ది రైతు కంటక ప్రభుత్వం అని, రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని, రైతుభరోసా వానకా లంలో ఎగగొట్టి యాసంగిలో మూడు ఎకరాలకే పరిమితం చేసిందని విమర్శించారు.అకాల వర్షాలకు దెబ్బతిన్న, పంట పొలాలకు ఎకరాకు రూ.20 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎస్.రాము నాయుడు,శ్రీ రాములు,రాజు నాయుడు,కొళాయి భాస్కర్,కంగారు తిమ్మప్ప,మద్దిలేటి,నరసింహులు, గంగాధర్,గోవర్ధన్,తిమ్మప్ప,అంజి,కామేష్ లు తదితరులు పాల్గొన్నారు.







# పచ్చి మేతతోనే - అధిక పాల దిగుబడి సాధ్యం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండల పరిధిలో ఇల్లూరు, నిదానపురం గ్రామాలలో మధిర మండల పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాల శిబిరాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య సహాయక సిబ్బంది పశు పోషకులకు తమ గేదలకు నిరంతరం పోషకాలు కలిగిన బహు వార్షిక పచ్చిమేత కో1, కో 2 నేపియర్ మేతలు పెంపకం చేపట్టినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక పాల దిగుబడుకు కొదవలేదని పశుపోషకులకు తెలిపారు.ఈ వైద్య శిబిరాలలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ రఫీ అహ్మద్ లక్ష్మణరావు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ కొండలరావు కిరణ్ మరియు సిబ్బంది గోపాల మిత్రులు పాల్గొన్నారు.

# వంగవీడు శివారు ప్రాంతంలో పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి


ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామ శివారులోని చెరువు అలుకు ప్రాంతంలో పేకాడుతున్న వారిని అదుపులో తీసుకున్నారు. మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి.విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వంగవీడు గ్రామ శివారులో పేకాడుతున్న పేకాట స్థావరాలపై ఎస్సై లక్ష్మీ భార్గవి తమ సిబ్బంది కోట ధర్మ శంకర్ లతో కలిసి దాడి నిర్వహించినారు. ఈ దాడుల్లో పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి ఒక బైక్ (ఏపీ 20 ఏ హెచ్ 9392) ఒక మొబైల్ రూ. 1200 నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు సమాచారం.

# పంబన్ బ్రిడ్జ్ దాటిన తొలి నౌక ఏపీదే!

ప్రజా గొంతుక డెస్క్(మే 2):



ఇటీవల తమిళనాడులోని రామేశ్వరం సమీపంలో చారిత్రక పంబన్ బ్రిడ్జి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ వంతెనను తొలిసారిగా ఏపీకి చెందిన సరకుల నౌక దాటింది. వైజాగ్ నుంచి ఏప్రిల్ 16న బయల్దేరిన '4 స్టార్' అనే సరకుల నౌక పంబన్ రైల్వే వంతెన దాటి కర్ణాటక కార్వార్ హార్బర్కు వెళ్లాల్సింది. కాగా, నౌక బయల్దేరిన రోజు నుంచి బంగాళాఖాతంలో బలమైన ఈదురుగాలుల కారణంగా ఏప్రిల్ 23 చేరుకోవాల్సిన 4 స్టార్ మే1వ తేదీన చేరుకుంది...



# మండల ప్రజలకు అండగా చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 02:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పోతులబొగుడ గ్రామంలో గొల్ల కిష్టయ్య మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి గ్రామస్తుల చేతుల మీదుగా వారి కుటుంబానికి అక్షరాల 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోతుల బొగుడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్, చాపల బిక్షపతి,కుమ్మరి నర్సింలు, రాజు గౌడ్,సిరి గౌడ్, సుధాకర్ గౌడ్,మంద శీను,మంద బిక్షపతి, రామా గౌడ్, పందుల సత్యనారాయణ, అల్లే సంజీవ ,మంద అశోక్, గొల్ల లక్ష్మణ్, మంద బాల్ రాజు , మంద సంజీవ,మంద నవీన్, మంద వేణు, మంద నవీన్ గ్రామ పెద్దలు యువకులు తదితులు పాల్గొన్నారు.

# నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



నీట్ (యూజీ)-2025 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లుపరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందిజిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 1176 మంది అభ్యర్థులు నీట్ పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలయిన కొత్తగూడెంలోని సింగరేణి ఉమేన్స్ కళాశాల,పాల్వంచ లోని టిజీఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్( బాలికల) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( కే ఎస్ ఎం) వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించబోయే అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలను చేయడం జరిగింది.అభ్యర్థులంతా అడ్మిట్ కార్డు నందు సూచించబడిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడును. పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును.పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గానీ,ఆభరణాలను గానీ, షూస్,సాక్స్,బెల్ట్ లు (ఉదా : చెవి దిద్దులు,క్లిప్పులు,రింగులు, మెట్టెలు,చైన్లు మరియు ఇతర ఆభరణాలు మరియు తాళ్ళు,తాయేత్తులు) బ్యాగులు లాంటివి అనుమతించబడవు.ఇలాంటివి ఏమీ లేకుండా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించడం జరుగుతుంది.పరీక్ష కేంద్రం ప్రవేశద్వారం వద్ద పురుషులను,స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు, గుర్తింపు కార్డు మరియు రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఒక పోస్ట్ కార్డు సైజు ఫోటోను తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావలెను. పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయి.పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదు.పరీక్ష రోజున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు,కంప్యూటర్ సెంటర్లు మూసివేయబడును.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని ముందుగానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి,పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేయబడును.పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం మరియు అత్యవసర వైద్య సేవలకు గాను ఏర్పాటు చేయడం జరుగుతుంది.జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న అభ్యర్థుల కొరకు కొత్తగూడెం బస్టాండు,రైల్వే స్టేషన్ మరియు ప్రధాన కూడళ్లలో,బస్సులు ఆగు స్థలాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనుటకై క్యూఆర్ కోడ్ ను అంటించడం జరుగుతుంది.అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఎలాంటి పెన్నులు,పెన్సిల్స్ తీసుకురావద్దు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు.

# 100కిలోల తలంబ్రాలు తీసుకొచ్చిన రామకోటి రామరాజు కు సన్మానం

శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ తలపెట్టిన ముత్యాల తలంబ్రాల పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి ప్రారంభించారు.




ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులచే 250కిలోల వడ్లను ఓలిపించి కళ్యానానికి అందించారు. గత 26సంవత్సరాలుగా రామ నామాన్ని లిఖింపజెపిస్తున్న రామకోటి రామరాజు నిరూపమాన రామభక్తికి మెచ్చి అపర రామదాసుగా కీర్తించి 100కిలోల ముత్యాల తలంబ్రాలు అందించడం మన గజ్వేల్ గ్రామానికే గర్వకారణం అన్నారు. గోటి తలంబ్రాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన పాల్గొన్న భక్తులకు తిరిగి ఉచితంగా పంపిణీ చేయడం అన్నది రామకోటి రామరాజు చేపట్టిన నిశ్వార్థ రామభక్తి అమోఘం అన్నారు.మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి మాట్లాడుతూ.... గోటితో వడ్లను ఒలిచే కార్యక్రమం భద్రాచలం వారు రామకోటి రామరాజుకు మూడోసారి అందించడం గర్వకారణం అన్నారు. ఏమి ఆశించకుండా చేస్తున్న సేవకు గాను భద్రాచలం వారు అతని రామభక్తికి మెచ్చి మూడోసారి కూడా 100కిలోల తలంబ్రాలు ఇవ్వడం అన్నది రామభక్తికి నిదర్శనం అన్నారు.సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ప్రతి భక్తునిచే రామ నామాన్ని లిఖింపజేయడమే కాకుండ వారందరి భద్రాచల రామయ్య కల్యానానికి కళ్యాన తలంబ్రాలు అందించడం అన్నది ఎవరు చేయలేని పని రామకోటి రామరాజు రామభక్తితో చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.

# డి.ఆర్.ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యాసంస్థ

ప్రారంభోత్సవం..పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లో నూతనంగా స్థాపించబడిన డి.ఆర్.ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యా సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై విద్యా సంస్థ యాజమాన్యంతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం సమాజానికి ఒక గొప్ప సేవ అని ఇక్కడ విద్యను అభ్యసించే విద్యార్థులు రేపటి పౌరులుగా దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేవిధంగా యాజమాన్యం దృష్టి సారించాలని...అదేవిధంగా నైతిక విలువలు, క్రమశిక్షణ, విజ్ఞానం కలిగిన విద్యే నిజమైన విద్య అని మరి అలాంటి గొప్ప లక్ష్యంతో ఈ పాఠశాల ప్రారంభిస్తున్న యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, మర్రి ప్రభాకర్ రెడ్డి, యాతం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగాఆల్విన్ కాలనీముస్లింల ర్యాలీ

ప్రజా గొంతుక యెల్లమ్మబండ




కశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు.శుక్రవారం నమాజ్ (ప్రార్థన) అనంతరం, యెల్లమ్మ బండ చౌరస్తా లోని మిసైల్ మెన్ ఏ పి జె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాలను పట్టుకుని. పాకిస్తాన్ మర్దబాద్, డౌన్ డౌన్. హిందూస్తాన్ జిందాబాద్ అని హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు.ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మతంపై ద్వేషం నింపుకొని దాడులు చేయడం దారుణం అన్నారు.పాకిస్తాన్ చేయించినట్లు హేయమైన చర్యకు పాకిస్తాన్ కి తగిన బుద్ది చెప్పాలని దానికి ప్రభుత్వానికి మేము అండగా ఉంటామని తెలిపారు.దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని, ఈ దాడులకు బాధ్యులైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమం లో ముస్లిం యువకులు,మత పెద్దలు భారీగా పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



ఎలిగేడు మండలం ధూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు కష్టకాలం పండించిన వడ్లను నేర్పుతూ మాచర్ చూసే నాథుడు లేక రైతులే మాచర్ చూసుకొని వడ్లను నేర్పుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాచర్ చూడడానికి తాత్కాలిక ఉద్యోగి ఉన్నా కూడా మాచార్ చూడు అని అడుగుతే రైతులనే దబాయిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు సెంటర్లు అధికారులు పర్యవేక్షించి రైతులకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు...

# భూ భారతి చట్టం నిబంధనల మేరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను...

-ఆ దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (ప్రజా గొంతుక):




శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధి కారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వ హణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యు త్ సరఫరా ఉండేలా చూసుకోవా లని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని మంత్రి అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావే శంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, ఎస్పి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, తహసీల్దార్ లు, సంబంధిత హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో లు అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రజా గుంతక మే 2 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ పట్టణ కేంద్రంలో గల బచ్చు న్ %డ%ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే బాలు నాయక్ సన్మానం చేసి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ శుక్రవారం మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ముఖ్యంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రైవేట్ సంస్థలు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల సిబ్బందిని అధ్యాపకులను విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ప్రైవేట్ %డ% ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించడం ప్రజా ప్రభుత్వం పనితీరు కు గీటు రాయని, ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్య నేర్పడంలో కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని నేటి బాలలు దేశ భవితకు పునాదులని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినందుకు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో ఉంటుందని, వారి తల్లిదండ్రులకు కూడా నాయొక్క అభినందనలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జంగయ్య మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి వి దేవేందర్ నాయక్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ పున్న వెంకటేశ్వర్లు ఎల్ కృష్ణయ్య కొర్ర రామ్ సింగ్ నాయక్ కిన్నెర హరికృష్ణ పాపా నాయక్ సురేందర్ రెడ్డి పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగాశ్రీ రామానుజాచార్యుల జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ రామానుజాచార్యుల వారి జయంతి వేడుకలు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీ భగవత్ రామానుజుల 1008 వ తిరునక్షత్రం సందర్భంగా స్వామివారికి విశేష తిరుమంజనం అభిషేకం అర్చన కార్యక్రమాలు వేదమంత్రోత్సరాల నడుమ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్ ముఖ్య అర్చకులు కారంపూడి కిరణ్ కుమార్ ఆచార్యులు, నల్లదీగల నరసింహాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## మండలటాపర్విద్యార్థికి సత్కారం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొడ్డుపల్లి రక్షిత 568/600 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్ సాధించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతల వెంకటరమణి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆన్లైన్ మెమో లు అందించారు

# సమ్మర్ క్యాంపుకు విశేష స్పందన...

ప్రజాగొంతుక (పాపన్నపేట, మే 2)




మండల కేంద్రమైన పాపన్నపేటలో యంగ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన సమ్మర్ క్యాంపుకు మొదటి రోజే విశేష స్పందన వచ్చిందని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో 15 రోజులపాటు నిర్వహించనున్న సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాల ఆటలు పాటలతో పాటు సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరాటే, యోగ తదితర విషయాలు నేర్పడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. వీటిని ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం, సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ భట్టు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు వేసవి సెలవుల్లో సువర్ణ అవకాశం కల్పించిందని వీటిని వినియోగించుకోవాలని సూచించారు. మూడు గంటల పాటు నిర్వహించే ఈ తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, అనిల్, రమేష్, సిఆర్పిలు నవాజ్ రెడ్డి, మహేశ్వరి ,సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్ సౌందర్య తో పాటు క్యాంపు ఇన్స్ట్రక్టర్ గజేంద్రుల నర్సింలు తోపాటు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం

తరిగొప్పుల మండలం రెండు ఏప్రిల్ 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం జనగణన లో కులగణన తీసుకోవడం చారిత్రాత్మక మని అన్నారు. ఈ స్పష్టమైన ప్రకటనతో అన్ని సామాజిక వర్గాలకు రాజకీయంగా ఉపయుక్తకరమని అదే విధంగా దేశ పురోగతిలో అన్ని సామాజిక వర్గాల భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో కులగననపై స్పష్టమైన ప్రకటన వెలవడంతో దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారు అన్నారు. ఈ గొప్ప నిర్ణయానికి నరేంద్ర మోడీ గారికి అభినందనలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఎడెల్లి రాం నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మచారి, కొన్నె రాజు, తల కొక్కుల శ్రీనివాస్ , జంగ వీరకుమార్ కలకుంట్ల రాజేందర్, బెల్లం రమేష్ ,మూడవత్ రవి నాయక్ ,బుక్య శ్రీకాంత్ నాయక్, కనకరాజు రావుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరి

జిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని అన్నారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు. నన్ను గుర్తించి నాకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



# తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ లో విద్యుత్ ఘాతం భారీ నష్టం

సుమారు కోటి రూపాయలు నష్టం ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ ఛాంబర్స్ భవనంలో శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్ సర్క్యూట్ సంబంధించినది ఈ ప్రమాదంలో ఛాంబర్స్ లోని ఫర్నిచర్,సంబంధిత ఫైల్స్, తదితర సామాగ్రి విద్యుత్ షాక్ తో పూర్తిగా దగ్ధమైనవి భారీగా పెద్ద నష్టం జరిగినది. అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగినది. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన మున్సిపల్ ఛాంబర్ రాష్ట్ర చైర్మన్ వెన్ రెడ్డి రాజు భవనాన్ని సందర్శించారు జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జరిగిన నష్టాన్ని అంచన వేయడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో చైర్మన్లు సొంతం నిధులతో నిర్మించుకున్న భవనం పురపాలికలో విప్లమాత్మక మార్పునకు వేదిక అయింది. సమర్థవంతమైన పాలన అవగాహన చైర్ పర్సన్ల సమస్యలు మెరుగైన పురపాలికకు సంబంధించి అనేక అంశాలకు దిక్సూచిగా నిలవడమే కాకుండా పూర్తిస్థాయిలో పురపాలక సంఘాలు పటిష్టవంతం చేయడంలో పలు సమస్యలను పరిష్కరించడంలో కూడా సమర్థంగా పనిచేసింది ఎంతో చారిత్రత్మకమైనటువంటి ఈ ఛాంబర్ లో విద్యుత్ షాక్ సంభవించడం బాదేసింది ప్రభుత్వం ఈ భవనానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ ఆర్ అండ్ బి శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోటి రూపాయలను మంజూరు చేసి పూర్తిస్థాయిలో ఆధునికరించాలని తెలంగాణ పురపాలిక గొంతుక అయిన ఛాంబర్స్ ప్రగతికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# బోటిగూడ గ్రామానికి పంచాయతీ హోదా

నూతన పంచాయతీగా పుట్టిన రోజు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభంఏండ్ల కల నెరవేర్చుకున్న గ్రామస్థులు శాలువాతో సత్కారించిన ప్రజలు శంషాబాద్, మే 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):



శంషాబాద్ మండలంలోని రామాంజపూర్ నుండి విడిపోయి ప్రత్యేక పంచాయతీగా ఏర్పడిన బోటిగూడ గ్రామానికి నూతన జీవం లభించింది. నూతనంగా ఏర్పడిన బోటిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శు క్రవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు. పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి విధుల ప్రారంభోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఏమ్మెల్యే ని పూల మాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. “ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న మా కల నెరవేరింది” అంటూ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు రేషన్, పింఛన్ కోసం రామాంజపూర్ వెళ్లాల్సిన అవసరం ఇకపై ఉండదని సంతోషం తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ “గ్రామస్తుల పట్టుదల వల్లే బోటిగూడకు పంచాయతీ హోదా లభించింది. ఇది ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనం. అందరూ ఐక్యతతో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి” అని పిలుపునిచ్చారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని సూచించారు. స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పథకాలన్నీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఏస్ చైర్మన్ రవి గౌడ్, వైస్ చైర్మన్ ప్రభు సాగర్, మాజీ జడ్పీటీసీ తన్వి రాజ్, ఎంపీడీవో, ఎంపీఓ, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యానించిన విజయ్ దేవరకొండ

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆకాష్ నాయక్ డిమాండ్

“వెంటనే అరెస్ట్ చేయాలి” %-% గిరిజన యువ నాయకుడు

హైదరాబాద్, మే 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):



తెలుగు సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని గిరిజన యువ నాయకుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. హీరో సూర్య నటించిన రెట్రో సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన విజయ్ దేవరకొండ, గిరిజనుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆయన ఆరోపించారు. ఆ కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ,”500 సంవత్సరాల క్రితం వారు బుద్ధిలేకుండా, మినిమం కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారు” అని వ్యాఖ్యానించినట్లు పేర్కొన్నారు. ఈ మాటలు గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆకాష్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.”ఇది ఖచ్చితంగా వివక్షత,అహంకారానికి నిదర్శనం” అని ఆకాష్ నాయక్ మండిపడ్డారు. విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు చట్టరీత్యా శిక్షార్హమని, ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు.”విజయ్ మాఫీ చెబితే సరిపోదు %-% న్యాయపరంగా ఎదుర్కొనాలి”ఈ విషయంలో మౌనం వహించే బదులు, వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజనులపై చెడ్డచెప్పే ప్రతి ఒక్కరినీ చట్టం ఎదుట నిలబెట్టి, న్యాయం చేయాలని కోరారు.

# డిగ్రీ విద్యార్థులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ళ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకుండా వారి జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ళ శ్రీనివాస్ విమర్శించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ఫీజులు చెల్లించలేనిదే పరీక్షలు నిర్వహించమని ప్రైవేటు కాలేజీల యజమాన్యం చెప్పడంతో యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ రెండు మూడు సార్లు పరీక్షలు వాయిదా పడ్డాయని, ప్రైవేటు కాలేజీల యజమాన్యంతో యూనివర్సిటీ అధికారులు చర్చలు జరిపి డిగ్రీ పరీక్షలు వెంటనే నిర్వహించాలని, ఇప్పటికే విద్యా సంవత్సరం ముగిసిందని పరీక్షలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎలా ఉన్నత చదువులకు వెళ్లడం పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం అవుతుందని ప్రశ్నించారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీల యజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పట్టింపులకు పోకుండా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ పరీక్షలు ఆలస్యం చేయకుండా వెంటనే నిర్వహించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపడతామని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# షాద్‌నగర్‌లో వడ్ల శివకుమార్ అదృశ్యం

నాలుగు నెలలుగా ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన

పెన్జర్ల గ్రామానికి చెందిన 35 ఏళ్ల వ్యక్తి %-% సమాచారం ఉంటే తెలియజేయమని విన్నవన షాద్‌నగర్, మే 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో నివాసముంటున్న పెంజర్ల గ్రామానికి చెందిన వడ్ల శివకుమార్ (వయస్సు 35) అనే వ్యక్తి నాలుగు నెలలుగా అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కుటుంబసభ్యులు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం ఇప్పుడిప్పుడే స్థానికంగా చర్చనీయాంశమవుతోంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, 2024 డిసెంబర్ 19వ తేదీ ఉదయం 10 గంటల ప్రాంతంలో శివకుమార్ ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పటి నుంచి ఇప్పటి వరకూ తిరిగిరాలేదని వారు తెలిపారు. మొదట రెండు రోజులు తాము సొంతంగా వెతికినా ఎలాంటి సమాచారం దొరకకపోవడంతో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు. అయితే ఇప్పటికీ అతని ఆచూకీ లభించకపోవడం గమనార్హం. శివకుమార్ గురించి ఎవరికైనా ఎలాంటి సమాచారం ఉన్నా 9666766399 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని మామిడి సిద్ధార్థ్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదృశ్యమైన వ్యక్తి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనతో రోజులు గడుపుతున్నారు. స్థానికుల నుంచి సమాచారం అందితే అతడి ఆచూకీ లభించే అవకాశం ఉందని ఆశతో ఎదురు చూస్తున్నారు.



# చిరస్మరణీయంగా ఉండాలి చేసే దానం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

శాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ.11 లక్షల విరాళం దాతృత్వంలో ముందుండిన రవి ఫ్రూట్స్ అధినేతలు %-% చెక్కు అందజేత
షాద్‌నగర్, మే 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):



"చేసే దానాలు చరిత్రలో నిలిచిపోవాలి. అవి పదిమందికి ఉపయోగపడేలా ఉండాలి. మనం చేసిన మంచి పనులు తరం తరం గుర్తుండాలి" అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్తలు భారీ విరాళం అందజేయడం నేపథ్యంలో ఈ విధంగా స్పందించారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధికి తన శక్తిమేరకూ కృషి చేస్తున్నామని, ప్రజల సహకారం ఈ కార్యానికి మరింత బలం చేకూరుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శుక్రవారం రోజు రవికుమార్ అగర్వాల్, కేదార్నాథ్ అగర్వాల్, రాజేందర్ కుమార్ అగర్వాల్‌లు కలిసి కళాశాల నిర్మాణ నిమిత్తం రూ.11 లక్షల విరాళాన్ని చెక్కుగా ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆసక్తి కలిగించింది.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్, "రంగారెడ్డి జిల్లాలోని ఈ ప్రాంతానికి ప్రభుత్వ విద్యాసంస్థలు చాలా అవసరం. విద్య ఒక కుటుంబానికే కాదు, సమాజానికే మార్గదర్శకం. చదువులద్వారా యువత భవిష్యత్తు మారుతుంది. ఇలాంటి సమయంలో దాతలు ముందుకు రావడం అభినందనీయం," అని పేర్కొన్నారు.విద్యా రంగానికి ఆదరణ,పుస్తకాలు పట్టిన చేతులు ఎప్పటికీ భవిష్యత్తును తీర్చిదిద్దగలవు. చదువుకోలేక వెనుకబడిన విద్యార్థులకు ఒక మంచి వేదికగా ఈ కళాశాల నిలవాలన్నదే మా సంకల్పం," అని అన్నారు. "పదిమందికి ఉపయోగపడే పనులు చేయడం జీవిత సార్థకత," అని భావోద్వేగంగా స్పందించారు.దాతల నుండి స్పందన,దాతలు మాట్లాడుతూ %-% "ఎమ్మెల్యే శంకర్ గారు చేపట్టిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలు మాకు నచ్చాయి. అందుకే ఈ గొప్ప పనికి మా వంతు సహకారం ఇవ్వాలనిపించింది. ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి మేమిచ్చిన ఈ విరాళం, ఒక మంచి లక్ష్యం కోసం ఉపయోగపడుతుందనే నమ్మకముంది," అన్నారు.విరాళం ఓ స్ఫూర్తిదాయక ఉదాహరణ,విరాళం అందజేసిన అనంతరం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దాతలను ప్రత్యేకంగా సన్మానించారు. "సామాజిక బాధ్యతగా విద్య కోసం ఇంత పెద్ద విరాళం ఇవ్వడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఈ కళాశాల భవిష్యత్తులో ఎంతోమంది విద్యార్థుల జీవితాలను మార్చబోతుంది," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, విద్యా శాఖ అధికారులు, స్థానిక బోర్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కళాశాల నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతాయని అధికారులు తెలియజేసారు.




# రాష్ట్ర మాజీ విప్ ఎం.యస్. ప్రభాకర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కర్క నాగరాజు

ప్రజా గొంతుక కూకట్ పల్లి

హైదరాబాద్ ఎ మ్మెల్సీ తెలంగాణా ప్రభుత్వం మాజీ విప్ ఎం.యస్. ప్రభాకర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసానికి కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో వెళ్లి శాలువాతో సత్కరించి పూల బోకే తో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కూతడి కృష్ణ, జాయింట్ సెక్రటరీ నాగార్జున, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సిబ్బందికి వేసవి సెలవులు ఇవ్వడం పట్ల హర్షం

అంగన్వాడి టీచర్స్ %ఃద%హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వెంపటి గురూజీ
ప్రజా గొంతుక న్యూస్,(మే2) సూర్యాపేట



ప్రతినిధి: అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు మే ఒకటి నుంచి 30 వరకు వేసవి సెలవులు ఇవ్వడం పట్ల మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు శుక్రవారం ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏరియా హాస్పిటల్ సెక్టార్ ఏరియాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ ఎండ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయి అధికారులకు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అధికారులకు జిల్లా పిడీలకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. పోరాటాలు, ఆందోళన లో ఫలితంగా నే ప్రభుత్వం సానుకూల నిర్ణయం నెలరోజులు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వేసవి సెలవులు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్లే స్కూల్ పిల్లలకు ఫుడ్ ను ఇంటికి ఇవ్వాలని ప్రభుత్వం సర్కులర్ జారీ చేసినందని వాటి అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడిచినది వెంటనే వేతనాలు పెంచాలని, ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి అయిన వారిని రెగ్యులర్ చేసి గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. అంగన్వాడి స్కూల్లను ప్రైమరీ స్కూల్లో కలిపే సెంటర్స్ ను అదే టీచర్ కు ట్రెయినింగ్ ఇచ్చి ప్రైమరీ స్కూల్ టీచర్ గా కొనసాగించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సెక్టార్ అధ్యక్షురాలు గుద్దేటి శారద, కార్యదర్శి దారజ్యోతి ,ప్రాజెక్టు నాయకులు కలకోట జ్యోతి, కారింగుల సావిత్రి, వీరమ్మ, సునీత, భాగ్యలక్ష్మి, రిజ్వాన, తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేటలో నకిలీ డాక్టర్లు, రేడియాలజిస్టులపైచర్యలు తీసుకోవాలి

తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ బ్యూరో :-



అనుమతులు, అర్హతలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, ఆపిల్ స్కాన్ సెంటర్, శ్రీకృష్ణ హాస్పిటల్ లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మాట్లాడుతూ, ఏప్రిల్ 24న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం సూర్యాపేటలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో, అనర్హులు రేడియాలజిస్టులుగా వ్యవహరిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా సేవలందిస్తున్న అంశాలు వెలుగుచూశాయని తెలిపారు. ఇప్పటికీ అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.అలాగే, డాక్టర్ సందీప్ అర్హత లేకపోయినా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాడని ఆరోపించారు. వారం గడిచినా చర్యలు లేకపోవడం ఖండించదగిన విషయమని అన్నారు. తక్షణమే విచారణ జరిపి సంబంధిత ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా, ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన జిల్లా వైద్యశాఖ అధికారులపై కూడా విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు ధరావత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘం ప్రతినిధి ఏనిగా సంతోష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, శ్రీకాంత్ గౌడ్, చామకూరి మహేందర్, సిలోజు గౌతమ్, ఓర్స్ మధు తదితరులు పాల్గొన్నారు.

# భీమిరెడ్డి నరసింహారెడ్డి 17 వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఈనెల 9న సూర్యాపేటలోని బియన్ రెడ్డి విగ్రహం వద్ద వర్ధంతి సభ
ప్రజా గొంతుక న్యూస్,(మే2) సూర్యాపేట:




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఎం సిపిఐయు పొలిట్ బ్యూరో సభ్యులు, శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత అమరజీవి కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి 17వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ తెలిపారు . శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1922 మార్చి 15న తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో జన్మించిన బి ఎన్ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రపంచం గర్వించదగ్గ పోరాటం చేశారని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఆరుగురు అగ్ర నాయకుల్లో బీఎన్ ఒకరని ఉన్నారు. ఆరంభం నుండి చివరి వరకు ఉద్యమాన్ని చేతబట్టి సాయుధ పోరాటం నడిపిన అలుపెరగని దిశాలి కామ్రేడ్ బి ఎన్ అని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించుకొని చట్టసభలకు పంపించారని అగ్రకులంలో పుట్టినప్పటికీ నిమ్న కులాల వారు పల్లకి మోసే బోయీలుగా ఉండరాదని రాజ్యాధికారం చేపట్టాలని సామాజిక న్యాయం పేరుతో అన్ని కులాలను వర్గాలను ఒక వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత బీఎన్ది అని అన్నారు. బి ఎన్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం రాష్ట్రపతి అవార్డు ప్రధానం చేసి సత్కరించిందని, ఉత్తమ ప్రజానాయకుడు శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ నల్లగొండ జిల్లాకు రావడానికి బి ఎన్ లేని పోరాటం నిర్వహించారని తెలిపారు. సూర్యాపేటలోని ఎల్ఐసి ఆఫీస్ రోడ్డులో భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం వద్ద ఈనెల 9న 17వ వర్ధంతి కార్యక్రమాన్ని భీమిరెడ్డి అభిమానులు అనుచరులు, సహచరులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు నక్క శ్రీనివాస్ ఏపూరి సోమన్న, మురపాక ఉగ్రయ్య ,లింగంపల్లి ఓంకార్, ఎల్ పంచాయతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్...

ద్వారా ఎంపికైన 10 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను...అభినందించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (ప్రజా గొంతుక):



శుక్రవారం ఐడిఓసి కలెక్టర్ చాంబర్ నందు ప్రభుత్వ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-%××% ఎంపికైన అభ్యర్థులు జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్, నియమితులైన ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ, వారు తమ హాస్టల్‌లో విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని, విద్యార్థుల భద్రత,ఆహారం,వసతి మొదలైన వాటిపై శ్రద్ధ పెట్టి పనిచేయాలని సూచించారు. నియామక పత్రాలు అందుకున్న వారికి వివిధ ప్రాంతాల్లోని హాస్టల్‌లో బాధ్యతలు అప్పగించబడ్డాయని తెలిపారు. మన్నె సాయి సౌజన్యకు అల్లంపూర్ మండలంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్, సురేష్ గౌడ్‌కు మల్దకల్ మండలంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్,బన్నరాజుకు గట్టు ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్,రమేష్‌కు గద్వాల్‌లోని ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్, ఆంజనేయులుకు గద్వాల్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్ – ,రామ్ గోపాల్‌కు మనోపాడ్ ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్,జయరాంకు రాజోలి ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్,శేషన్నకు ఉండవెల్లి ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్, నరేష్‌కు వల్లూరు ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్,ప్రసాదుకు అలంపూర్ మండలంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సరోజమ్మ ,తదితరులు పాల్గొన్నారు.




# ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించడం మన బాధ్యత

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వెలిజర్ల గ్రామ శివాలయ పునర్నిర్మాణానికి రూ.51 వేలు విరాళం వెలిజర్ల, మే 2 (ప్రజా గొంతుక):

వెలిజర్ల గ్రామ శివాలయ పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రూ.51,000 విరాళాన్ని అందజేశారు. గ్రామ ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు చేపట్టిన ప్రయత్నాన్ని అభినందించిన ఆయన, ఆలయ కమిటీకి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. గ్రామాల్లోని ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలు. వాటి పునర్నిర్మాణానికి అందరూ ముందుకు రావాలి” అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ గోదాపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా దేవరం అమృతా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్





సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ గోదాపద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వస్వామి దేవాలయ నిర్వహణ కమిటీని శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా దేవరం అమృతారెడ్డి ఉపాధ్యక్షులు తమ్మనసుజాతా నాగేశ్వరావు జక్కల మల్లయ్యతెలుకుంట్ల శ్రీనివాస్ ప్రధానకార్యదర్శులుగా దేవరం మల్లేశ్వరి శ్రీనివాస్ రెడ్డి,గుండా శ్రీనివాస్,బెల్లంకొండ శ్రీనివాస్,చిట్టి ప్రోలు నాగేశ్వరావుకోశాధికారి గాచిల్ల చల్లి అనంద్ కూమార్కార్యవర్గ సభ్యులు పచ్చిపాల మల్లికార్జున్ రావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

అలంపూర్ : కూకట్ పల్లి, హైదరాబాద్ వాస్తవ్యులు భద్రయ్య శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానమునకు 340 గ్రాముల బరువు గల రెండు వెండి ప్లేట్లు బహూకరించారు. వీటి విలువ రూ.34,000-00 అని వారు తెలిపారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (ప్రజా గొంతుక):



# పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ.కొండా కౌశిక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్తపల్లి గ్రామపంచాయితీ భవన్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని రెవిన్యూ అధికారులను బీఎస్పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు. ఆ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గా పరిపాలన వెలగబెట్టినప్పటికీ పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కనీసం పంచాయతీ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కాటాయించలేని అసమర్థులుగా ప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్నదని తక్షణమే ప్రజల అవసరాల రిత్యా పరిపాలన అవసరాల రిత్యా ఆ ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీ కార్యాలయానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొత్తపల్లి పంచాయతీ ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని బహుజన సమాజ్ పార్టీకి ఆ పంచాయతీలో అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పని చేస్తుందని పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి బిఎస్పి కృషి చేస్తుందని అన్నారు. బహుజన జాతులైన ఎస్సీ, ఎస్టీ బీసీలు ఐక్యం కావాలని తద్వారా బహుజన రాజ్యాధికారం తెలుసుకోవాలని అందుకోసమని బీఎస్పీని ప్రజలు ఆదరించాలని పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలలో ఉండే విద్యార్థులకు అంబులెన్స్ పెట్టండి...

ఆరోగ్యమైన పరిస్థితులకు అంబులెన్స్ విద్యార్థులకు ఉండాల్సిందే అంటున్నారు తల్లిదండ్రులు,
ప్రజా గొంతుక డెస్క్ (మే 2):



తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో ఆరోగ్య పరిస్థితుల పైన ప్రతి పాఠశాలకు ఒక అంబులెన్స్ పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులుఅంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఊరి చివరలో ఉండడం వలన రాత్రిపూట సమయంలో విద్యార్థు లకు ఆరోగ్య పరిస్థితులు నిమిత్య వానాకాల సమయంలో కావచ్చు ఇతరత్రా సమయ పాలనలో కావచ్చు జాగ్రత్త ఉండడానికి అంబులెన్స్ ఉండాల్సిందే అంటున్నారు. తదుపరి 108 సమయానికి రాకపోవడంతో జాగ్రత్త కోసం అంబులెన్స్ పెట్టాలంటు న్నారు.వారి స్థానిక నుండ సు దూరం విద్యార్థులకు సీట్లు రావడం వలన తల్లిదండ్రులు సరైన సమయానికి రాలేని స్థితిలో ఉన్నప్పుడు.. ఈ ఆంబులెన్స్ ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. విద్యార్థులు రాత్రిపూట సమయంలో బాత్రూం కి వెళ్లవలసి వచ్చినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త కోసం అంబులెన్సులు ఉంటే చాలా మంచిది అని అంటున్నారు. అనుకోని సంఘటనలు జరిగినప్పుడు తొందరగా వెళ్లడానికి పనిచేస్తుంది అన్నట్టు తల్లితండ్రులు ఇతరత్రా వారు భావిస్తున్నారు.దీనికి సంబంధించిన అధికారులు విద్యా శాఖ మంత్రి కమిషనర్ వరకు దీని క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే గురుకుల సొసైటీలో అంబులెన్సు ఏర్పాటు చేయవల సిందిగా తెలంగాణ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# అయిజ గురుకుల పాఠశాల కొరకు పట్టువదని అయిజాఅఖిలపక్ష కమిటీ నాయకులు...


-కలెక్టర్ సంతోష్ కుమార్ కి వినతి వినతి పత్రం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2 (ప్రజా గొంతుక):




గత కొన్ని సంవత్సరాల క్రితం ఐజ మండలానికి సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలర పాఠశాల మంజూర్ అయింది. కొన్ని రోజులు ఐజ హైస్కూల్ నందు నడిపారు. అక్కడ మిగతా డేస్ కాలర్ కు ఇబ్బంది కావడం వల్ల ప్రైవేట్ బిల్డింగ్ లోకి మార్చుకుందామని అనుకునే లోపే కొన్ని ఇబ్బందుల వల్ల గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి గ్రామానికి మార్చారు. ఐజ మండలానికి దక్కాల్సిన గురుకుల పాఠశాల ఇతర ప్రాంతాలకు తరలిపో వడం వల్ల ఇక్కడ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా రు విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు ఎర్రవల్లి నుండి ఐజ మండలానికి కేంద్రా నికి మార్చమని గతంలో మీకు చాలాసా ర్లు విన్నవించాం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి గారికి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గారికి, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి కి, మరియు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గౌరవనీయులు సంపత్ కుమార్ కి కూడా ఐజకు మార్చమని తెలిపాం. ఐజ లో ఉన్న ప్రైవేట్ బిల్డింగ్ యాజమాన్యం కూడా అంగీకరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెంటు మాట్లాడి ఐజకు గురుకుల పాఠశాలను వెంటనే మార్చుదామని ఈ విద్యాసంవత్సరం నుండి ఇక్కడకు రప్పించే ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర దొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు, దండోరా హనుమంతు, టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముక్కెరన్న, మాచర్ల ప్రకాష్ బీఎస్పీ రాంబాబు, రమేశ చారి, కోళ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రమణీయం ఆత్మా రాముని కళ్యాణం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:





మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన తరతరాలుగా స్వయంభుగా వెలసియున్న శ్రీ ఆత్మా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవోపేతంగా ఆలయ అర్చకులు శుక్రవారం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా ముందుగా స్వామివారికి విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం కంకణ ధారణ యజ్ఞోపవీత ధారణ యోక్త ధారణ స్వామివారు, అమ్మవారు ప్రవర్లు, జిలకర, బెల్లం, గౌరీ పూజ వంటి కార్యక్రమాలు నిర్వహించగా, సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నమందు అమ్మవారికి మాంగల్య ధారణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం తలంబ్రాల వేడుకను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు ఆలయ సిబ్బంది, అర్చకులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ముందుగా గర్భాలయంలోని మూలవిరాట్లను దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అనంతరం కళ్యాణ మండపంలోని ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి దుమ్ముగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కెల్లా. శేఖర్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా దుమ్ముగూడెం తాసిల్దార్ ఎం. అశోక్ కుమార్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండల చైర్మన్ గోర్స. అశోక్ కుమార్, ధర్మకర్తల మండల సభ్యులు, దేవస్థానం ఈవో సుదర్శన్, భద్రాచలం రామాలయం అర్చకులు శ్రీ పొడిచేటి శ్రీనివాస రామానుజ చార్యులు వారి శిష్య బృందం, ఆలయ అర్చకులు శ్రీ కొంపెల్లి సత్యనారాయణమూర్తి, దేవాలయాల సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
శనివారం 03 మే 2025



## చిరంజీవులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఎంపీ కోటిరెడ్డి....

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు నద్ది రమేష్ మంగమ్మ కుమారుడు కూతురులు చిలసౌ మధుప్రియ యామిని మణికంఠ యాదవులకు నూతన పట్టు వస్త్రం కరణ మహోత్సవము శుక్రవారం ధరేష్ పురం గ్రామంలో శ్రీ బుక్క అంజయ్య ఫంక్షన్ హాల్లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కాంగ్రెస్ పార్టీయువజన నాయకులు రాజా రమేష్ యాదవ్ మాజీ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నద్ది యాదగిరి యాదవ్ వెంకటాపురం అచ్చాలు గిరి శేఖర్ గోగు శేఖర్ వెంకటాపురం బుచ్చయ్య విష్ణు రమేష్ లింగయ్య యాదవ్ కొండల్ నగేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ గుర్రం పోడు..



గుర్రంపోడు మండలం పిట్లంగూడెం గ్రామానికి చెందిన కట్ల శ్రీను ముదిరాజ్ - పద్మ దంపతుల కుమార్తె అంజలి - స్వామి ముదిరాజ్ ల వివాహ మహోత్సవం గురువారం ధరేశ్వపురం లోని లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ నందు జరిగి నది. ఈ వివాహ మహోత్సవానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కమతం జగదీశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కట్ల నరసింహ, పులకరం యాదగిరి, కట్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావుని కలుసుకున్న కేశంపేట్ బిఆర్ఎస్ నాయకులు

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని శుక్రవారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసిన కేశంపేట మండలం బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ పల్లెసర్సింగ్ రావు , షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్, మరియు కొండారెడ్డిపల్లి యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, దశరత్, మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి యోగక్షేమాలు మాట్లాడుకున్నారు.

## కేజీబీవీ జూనియర్ కళాశాల గట్టులో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం..!

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2(ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి గ్రూపులలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గుంటి గోపీలత తెలియజేశారు.తెలుగు మీడియంలోఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 40సీట్లు, బైపిసి గ్రూపులో 40సీట్లు కలవు.10వ తరగతి పాసైన బాలికలు మాత్రమే అర్హులు.దరఖాస్తు నింపిన ఫారం కళాశాల దగ్గరే ఇవ్వాలని, దరఖాస్తుతో పాటు 10వ తరగతి ఒరిజినల్ మెమో,పాస్ పోర్ట్ సైజ్ఫోటో,ఆధార్,బోనఫైడ్, కుల మరియు ఆదాయ ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను జతపరచవలెనిందిగా సూచి స్తూ,సూచించిన డాక్యుమెంట్స్ జతపరచనిచో దరఖాస్తు తిరస్కరించబడునని ప్రిన్సిపాల్ తెలియజేశారు.మరిన్ని వివరాలకై సంప్రదించాల్సిన నెంబరు 8008530209.



# అయ్యో ఐకేపీ సెంటర్ల ధాన్యం కాంట జరిగేనా. రైతుల అవస్తాలు. వర్షాలు పడితే పరిస్థితి ఏంటి

ఇంచార్జి ల పనియెక్కడ.రామారెడ్డి మండల కేంద్రం లో మొత్తం ఇదేం తీరు సార్లు పట్టించుకోని. ఐకేపీ అధికారులు ఎండలో అవస్తులు పడుతున్న ఇస్సన్నాపల్లి రైతులు తహసీల్దార్ తనిఖీ చేసిన మారని తీరు.పోసి నెల రోజులు అయినా. కాంట అయితలేదు.ప్రజాగొంతుక. డెస్క్.కామారెడ్డి



ఆరుకాలం కష్టించి కుటుంబ సభ్యులతో సమేతంగా అన్నదాత ఎంతో కొండంత ఆశలతో వ్యవసాయం చేస్తే అందులో వరి రకం వరి ధాన్యాన్ని పండించడానికి ముగ్గు చూపుతున్నారు. ఈ ఏడు వాతావరణ దృశ్య వరి కి రోగాలు రావడం ఓకే ఎత్తు అయితే భూగర్భ జలాలు అడుగంటడం మరో గుద్ధిబండలా మారింది. ఇలా అన్ని యాస ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే మిగిలేది ఏమిటి అని ప్రశ్నించుకుంటున్నా రైతు. ఈ యొక్క వరి కోతకు వచ్చి సుమారు 30 రోజుల పైనే అవుతున్న వరి కొనుగోలు కేంద్రాలలో కుప్పలు కుప్పలుగా ఎటు చూసినా కనుచూపుమేర ఉన్న కుప్పలు ఉన్నట్లుగానే ఉన్నాయి. కొనుగోలు జాప్యం ఎందుకు జరుగుతుంది. గతంలోసహకార సంఘాలు కొనుగోలు చేసినప్పుడు తర్జనభజనగా మరికొనుగోలు ధాన్యం సాఫీగా జరిగేదని అనిరైతులంటున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా సంఘాలు బలోపేతం కావాలని వారి కోసం ప్రత్యేకంగా ఐకెపి సెంటర్లకు కొనుగోలు చేయమని కలెక్టర్ లా ద్వారా సూచనలు ఇచ్చారు. ఎందుకు సంబంధించిన ప్రణాళిక ప్రకారం వారికి ట్రైనింగ్లు కూడా ఇవ్వడం జరిగింది. సెంటర్లకు ఇన్చార్జిలను అప్పగించారు. ముఖ్యంగా కోఆర్డినేట్ ఎలా ఉండాలి. వరి ధాన్యాన్ని ఎలా సేకరించలి. వాటిని తరలింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వీటన్నిటిపై ట్రైన్ అయిన ఎక్కడ..? వడ్లు తరలించడంలో గల జాప్యం కు సంబంధించిన కారణం ఏమిటి..? అని రైతులు ఆపోతున్నారు. ఇలాగే కొనుగోలు కేంద్రాలలో వడ్లు వెనువెంటనే ధాన్యాన్ని తరలించడంలో అలసత్వం వహిస్తే కొనుగోలు దేవుడెరుగు రైతు మాత్రం గుండె పగిలే అవకాశం లేకపోలేదు. అదేవిధంగా కొనుగోలు సెంటర్లలో రైతులకు ఇబ్బంది లేకుండా టెంట్లు లేకపోవడం, ఎండ తీవ్రత వల్ల సరైన మంచినీరు అందకపోవడం, ముఖ్యంగా విద్యుత్ సరఫరా లేకపోవడం చీడపీడలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. చిమ్మ చీకటిలో వరికుప్పల వద్ద పడుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. ఓ మండల కేంద్రంలోని సెంటర్ రోడ్డు వైపు వరి ధాన్యం కు సంబంధించి విద్యుత్ దీపాలు లేకపోవడం వారు చిమ్మ చీకటిలో సతమతమవుతున్న రైతులు వీరుని పట్టించుకునే వారు ఎవరు.. వీరు రైతులు కారా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక సెంటర్ల విషయానికి వస్తే దీనికి తోడు హమాలీల కొరత, ఇవన్నీ ఈ రబి సీజన్లో సమస్యలు తలెత్తాయి. కొనుగోలు సెంటర్ల కోఆర్డినేటర్లను అడగగా మాకు ఒక్కొక్కరికి రెండేసి మూడేసి సెంటర్లు ఇన్చార్జి ఉన్నాయి. ఎక్కడ స్థిరంగా ఉండడం లేదు. ముఖ్యంగా హమాలీల కొరత వల్ల జాప్యం జరుగుతుందనడం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోసిన వరి ధాన్యం పోసినట్లు గాని కొనుగోలు కేంద్రాలలో కనువిందుగా కనిపిస్తున్నాయి. వాతావరణ దృశ్య రైతులు ప్రాణాలను గుండెలో పెట్టుకొని ఆకాశం వైపు చూస్తున్నారు. ఈ యొక్క వడ్ల తరలింపు పూర్తయ్యేసరికి ఖరీఫ్ సీజన్ వచ్చే అవకాశం ఉంటుందేమో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కామారెడ్డి జిల్లా లోని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు

ఐ డి ఓ సి. కామారెడ్డి తేది:02-05-2025.



భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం (%జూాన్రా+%), సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన 'సమాచార హక్కు మరియు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం (%జవత్‌శీవ శీఖ జుజుఎవశ్రీశ్రీపజుఎవ%)' పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో కామారెడ్డి %×జుజు% నందు పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 02-05-2025 రోజున నిర్వహించిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ. ఆశిష్ సంగ్వాన్ గారు హాజరై సలహాలు సూచనలు ఇచ్చి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొనుటకు పంచాయతి కార్యదర్శులకు సుచించినారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళా-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభసమాచార హక్కువంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర , వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా మరియు శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగా ఇట్టి కార్యక్రమమునకు శ్రీ. యం.రాజేందర్ ఇంచార్జ్ %=వీ%, శ్రీమతి. పి.సవిత %జుజువవీజఅజవ °అంఅఱఝఞ్ఞ్ చీఱఅఓఒఓఒఒ% గారు, %ూకీఱ. డీ. జఝుఱఅఎరూఱ బీఝుఖుఎ జుజుూ ఁ ×/వ°ూఎంఞ్ఞఅఱశ్రీఉఖుఞ్ఞ జశీక్షీశ్రీపఎఞ్ఞీకీ,(వ.డీ.) ూకీఱ. ఖ. వీఋఖుఞ్ఞశ్రీఱ ఙూూ, ూకీఱ. ూకీఱఅఅఱఋఋఅ ఙూూూ ఖుఋ౬ఖుకీవఎంఎం%, మరియు %ూకీఱ. ఖ. +శీజుఖుఞ్ఞశ్రీ ఖకీఅంఞ్ఞఋఱ ఫ్జూఙూ.=ఎ ూకీఱ. +. ఖఱఅంఞ్ఞఖుఅ%, సుపరిండేంట్ %=ఒదీ% రిసోర్స్ పర్సన్లు గార్లు హాజరైనారు.

## కెసిఆర్ లక్ష రూపాయలు సరే రేవంత్తులంబంగారం ఎక్కడ?”

మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్ డివిజన్ ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 209 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "మహిళల సుస్థిర భవిష్యత్తు కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూ, కోటి మహిళలను కోటీశ్వరురాళ్లుగా చేసే లక్ష్యంతో రేవంత్ సర్కార్ వచ్చిందని చెప్పారు. కానీ 18 నెలలు గడిచినా ఒక్క మహిళ అయినా కోటీశ్వరురాలు అయిందా?" అంటూ ప్రశ్నించారు.ప్రజలకు తులం బంగారం ఇచ్చే వాగ్దానాన్ని గుర్తుచేస్తూ, "ఇంకా ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వంపై ప్రజల తరపున గట్టి పోరాటం చేస్తాం" అని స్పష్టం చేశారు సబితా ఇంద్రారెడ్డి.ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల ఎమ్మార్వో పి. వేణుగోపాల్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి రెడ్డి, లోకసాని కొండల్ రెడ్డి, ధర్మల్ల అశోక్, అంకిరెడ్డి, గౌని శ్రీనివాస్ గౌడ్, అరవింద్ శర్మ,సుశీల రెడ్డి ఊర్మిళా రెడ్డి, సాజిత్, రాగం ఎల్లయ్య, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, రాజేష్ గౌడ్, కొండ గిరి గౌడ్, రిషి, గోవర్ధన్ రెడ్డి ,ప్రత్యుష్, రాగం సునీల్ యాదవ్ ,కడారి రాజు యాదవ్, ఆకుల అరుణ్ కుమార్, కిరణ్ ,సాయి ,రాగం సురేష్ యాదవ్, ఫయాజ్ ,కట్ల ప్రవీణ్ తేజ, సాలమ్మ, రాజశేఖర్, భాగ్యలక్ష్మి, బాలరాజు ,సుధా, శృతి, జాంగిర్, నరేష్ గౌడ్, యాదగిరి, దేవరాజ్ శివ ముదిరాజ్, ఎల్లాద్రి కిషోర్, మురళి తదితరులు పాల్గొన్నారు సుశీల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## వడ దెబ్బల వల్ల జాగ్రత్త. ఉండాలి. కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి



పత్రిక ప్రకటన కామారెడ్డి - తేది 02.5.2025వేసవి కాలంలో వడ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమయితే తప్ప బయటికి వెళ్లకూడదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వేసవిలో చేయవలసినవి, చేయకూడనివి కరపత్రాల రూపంలో ప్రచారం సాగించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గ్రామాల్లో పాటల రూపంలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు చల్లని ప్రదేశాల్లో ఉండటానికి ప్రయత్నించాలని, బయటికి వెళ్లడం అత్యవసరం అయితే గొడుగు లేదా టోపీ, తలపాగా కట్టుకోవాలని తెలిపారు. ఎండలో తేలికపాటి శరీరక శ్రమకు మాత్రమే హాజరు కావాలన్నారు. ఉప్పుతో గల మజ్జిగ లేదా గ్లూకోజ్ నీటిని ఎక్కువగా తీసుకోవాలని, ద్రవ పదార్థాలు, పండ్లరసాలు తీసుకోవడం జరగాలని తెలిపారు. వడ దెబ్బకు గురైన వ్యక్తులను చల్లని ప్రదేశాలకు తరలించాలని, వేడితో బాధపడుతున్న వారికి వదులు దుస్తులు ధరించాలని అన్నారు. వడ దెబ్బ సోకిన వారు తీవ్రంగా ఉంటే వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని అన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రత్యక్ష సూర్యకాంతికి గురికాకుండా ఉండాలని, నలుపు, సింథటిక్, మంద పాటి దుస్తులను వినియోగించకూడదని తెలిపారు. వేసవిలో ఉప్పు కలిగిన ద్రావణం ను ఎక్కువగా తీసుకోవాలని, నిపసించే గదుల్లోకి వేడి గాలి సోకకుండా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి




..రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలిమే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలిలిభూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలిలినీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలులిఅర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలిలిభూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చ%ా



# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుడు గుండెపోటుతో మృతి

కూతురిని పంపేందుకు వచ్చిన సమయంలో హఠాన్మరణం



శంషాబాద్, మే 2 (ప్రజా గొంతుక ప్రతినిధి): రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. ఝార?ండ్‌కు చెందిన ప్రయాణికుడు గుండెపోటుతో మృతి చెందాడు.వివరాల్లోకి వెళ్తే ం ఝార?ండ్ రాష్ట్రానికి చెందిన ఆజాద్ అనే వ్యక్తి తన కూతురు నస్రిన్‌ను బీదర్‌లోని షాహిన్ కాలేజీలో ఇంటర్ చదివించేందుకు పంపించేందుకు రాంచీ నుండి ఇండిగో విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చాడు. విమానం దిగిన కొద్ది సేపటికే అతనికి ఆకస్మికంగా తీవ్ర గుండె నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు.వెంటనే స్పందించిన విమానాశ్రయ సిబ్బంది ప్రాథమికంగా సిపిఆర్ చేసి, అతనిని విమానాశ్రయం అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఈ విషాదాన్ని చూసిన కూతురు నస్రిన్, తన బాబాయ్ సజ్జత్‌కు సమాచారాన్ని తెలియజేసింది. హైదరాబాద్ గోల్కొండ ప్రాంతంలో నివసిస్తున్న సజ్జత్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. శంషాబాద్ ఆర్జిఐ ఎయిర్ పోర్ట్ పోలీసులు మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలి





ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్రాజ్యాంగ పరిరక్షణ కోసం మాలలు ఉద్యమించాలని ప్రముఖ అంబేద్కర్ వాది రేంజర్ల రాజేష్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లో జాక్ వైస్ చైర్మన్ చేపూరి నరసింహా అధ్యక్షతన చౌటుప్పల్ డివిజన్ మాలల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రేంజర్ల రాజేష్ మాట్లాడుతూ మాలలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మాల మాల చరిత్ర గురించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. మాలలకు న్యాయం జరగాలంటే ఉద్యమాలే శరణమని పేర్కొన్నారు. ప్రతి మాలవ్యక్తి అంబేద్కర్ చరిత్ర చదువుకోవాలని కోరారు.ఎంపైరికల్ డేటా ప్రకారం వర్గీకరణ జరగలేదని, రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. దక్షణాది రాష్ట్రాలపై బిజెపి కన్ను పడిందని అందుకే మందకృష్ణ పావుగా ఉపయోగించుకొని అధికారంలోకి రావాలని చూస్తుందని ఆరోపించారు. మాల ప్రజాప్రతినిధులు వర్గీకరణ జరిగిన స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ఉద్యమాలతోనే మాలలు హక్కులు సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ చైర్మన్ చెరుకు రామచంద్రం. మాల స్టూడెంట్ యూనియన్ మంచాల లింగస్వామి, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కుసంగుల రాజు, నాయకులు కొంగరి నరసింహ, దొంత సత్యం, ఈద శంకరయ్య, మహేశ్వరం కృష్ణయ్య, బొంతల ఓం ప్రకాష్, సంఘం నరసింహ, జువ్వి నరసింహ ఎన్న మల్ల నాగరాజు , పెరుమళ్ళ రవి, రాపోలు పవన్, కట్ట గాలిబ్, మంచాల నరసింహ, తగరం వెంకటేశం, వల్లమళ్ళ భాస్కర్, సోదరి రమేష్, దొడ్డి గణేష్, కట్ట రత్నయ్య, జువ్వి రఘుపతి, జూవి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను టెర్రరిస్టులతో పోల్చిన విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



హైదరాబాద్, మే 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):"ఈ దేశానికి మూలపురుషులు గిరిజనులే. అలాంటి వారిని టెర్రరిస్టులతో పోల్చడం నేరమే, అవమానమే" అంటూ విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలపై లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ తీవ్రంగా స్పందించారు. ఆదివాసీల మనోభావాలను దెబ్బతీసేలా, వారి ఆత్మగౌరవాన్ని తుంచేలా మాట్లాడటం తగదని ఆయన మండిపడ్డారు.ఇటీవల ఓ సినిమా ప్రమోషన్‌లో విజయ్ దేవరకొండ జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఘటనను ప్రస్తావిస్తూ, "500 సంవత్సరాల క్రితం ఆదివాసులు కూడా ఇలా దాడులు చేసేవారు, వారికే చదువు లేదు, అర్థం కాదు" అనే విధంగా మాట్లాడడం గిరిజనులపై తీవ్ర అవమానం అని రాంబల్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం అపరిపక్వత మాత్రమే కాదు, గిరిజనులను సామాజికంగా నిందించే శృతి మించి దూషణ అని విమర్శించారు.విజయ్ దేవరకొండపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఆయనపై పోలీస్ శాఖ స్వయంగా సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఎస్సీ ఎస్టీ కమిషన్ కూడా స్వప్రేరణతో చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది."ఈ వ్యాఖ్యలపై విజయ్ దేవరకొండ బహిరంగంగా మన్నించుకోకపోతే, మేము రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతాం" అని రాంబల్ నాయక్ హెచ్చరించారు. ప్రజల్లో గిరిజనుల పట్ల విరుపును కలిగించే ప్రయత్నాన్ని ఊరుకోబోమని స్పష్టం చేశారు.

# "ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి"

## "మావోయిస్టులతో శాంతి చర్చలకు కేంద్రం సిద్ధం కావాలి



హైదరాబాద్, మే 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై చేస్తున్న హత్యాకాండను అఖిల భారత విద్యార్థి సమైక్య (ఎఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఆదివాసీల హక్కులను భ్రష్టు పెట్టే విధంగా ముందుకు సాగుతున్న ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు."ఛత్తీస్‌గఢ్‌లో బలగాల మోహరింపుతో కేంద్రం మావోయిస్టు ఉద్యమాన్ని జాతీయ భద్రత పేరిట అణచివేయాలని చూస్తోంది. హోం మంత్రి అమిత్ షా 'చివరి మావోయిస్టు చంపేవరకు ఆపరేషన్ కొనసాగుతుందని' చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని తుడిచిపెట్టే విధంగా ఉన్నాయి" అని ఆకాష్ నాయక్ విమర్శించారు."ఇది మావోయిస్టులతో సైనిక యుద్ధం కాదని, కేంద్రం చేస్తున్నది ఆదివాసీ ప్రజల భూములు, అడవులు లూటీ చేయడమే లక్ష్యంగా సాగుతున్న ఆపరేషన్" అన్నారు. ఈ చర్యలవల్ల అక్కడి ఆదివాసీ ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారని, అడవుల నుంచి తరిమివేయబడుతున్నారని పేర్కొన్నారు.ఆపరేషన్ కగార్ వెనుక కేంద్ర ప్రభుత్వం ఖనిజ సంపదను విదేశీ కార్పొరేట్లకు అప్పగించే కుట్ర నిర్వహిస్తున్నదని ఆయన ఆరోపించారు. "మావోయిస్టులు ఇప్పటికే శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. కేంద్రం గౌరవంతో స్పందించాలి. అప్రజాస్వామిక ధోరణితో హింసను ముదలుపెట్టవద్దు" అని ఆకాష్ నాయక్ హెచ్చరించారు."కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్‌ను విరమించకపోతే, ఎఐఎస్ఎఫ్ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుంది. ఆదివాసీలపై జరుగుతున్న దాడులను దేశం మొత్తం చూసింది. మేము ప్రశాంతంగా కూర్చుండబోము" అని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.

ప్రజా గొంతుక
శనివారం 03 మే 2025



# “ప్రతి రైతు కన్నీటి ముద్దే...

## నష్టపోయిన ప్రతి గింజకు న్యాయం చేస్తాం”

షాద్ నగర్:మే 02(ప్రజా గొంతుక)“అకాల వర్షం రైతుల కలలు చెరిగిన శబ్దం.. తక్షణమే వారికి భరోసా ఇవ్వాలి” అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్‌నగర్ మండలంలోని చిల్కమర్రి గ్రామంలో వడగండ్ల వానతో తడిసి ముద్దైన వరి పొలాలను ఎమ్మెల్యే శంకర్ శుక్రవారం ఉదయం తక్షణమే పరిశీలించారు. ప్రతి రైతు బాధను ఆయన అక్కడికక్కడే అధికారులకు వివరించారన్నట్టు గ్రామస్థులు చెప్పారు.రైతులు బడికెల యాదయ్య, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డిలతో మాట్లాడిన ఎమ్మెల్యే... “మీ నష్టాన్ని ప్రభుత్వం ఊరుకోదు. ప్రతి నష్టం పత్రికపై మాత్రమే కాకుండా, ప్రభుత్వ మనసులో రికార్డు చేయిస్తాం” అన్నారు. వెంటనే మద్దతు ధరకే కాకుండా పంట నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన రైతుల జాబితా సిద్ధం చేసి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.“మోదీ పాలనలో రైతు కనీస గౌరవం కోల్పోతే, కాంగ్రెస్ పాలనలో రైతు కన్నీటి మూల్యమే ప్రభుత్వ ధ్యేయం” అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రకృతి వైపరీత్యానికి రైతు బాధితుడవడాన్ని సహజంగా చూసే విధానాన్ని కాంగ్రెస్ ఖండిస్తుందని, రైతుల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, ఇతర నాయకులు బస్వం, రాజేందర్ రెడ్డి, ఇబ్రహీం, రాయికల్ శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిచట్టం,రెవెన్యూ సదస్సులపైసమీక్ష సమావేశం....

## పైలట్,ప్రాజెక్టుగా ఇటిక్యాల మండలం.జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్.

ప్రజా గొంతుక ప్రతినిధి మే2జోగులాంబగద్వాల

భూభారతిచట్టంఅమలుకుమే05నుండిమే16.2025వరకుఇటిక్యాలమండలాన్నిపైలట్‌గాఎంపికచేసినందున,తహసీల్దార్లుపూర్తిగాసిద్ధంగాఉండిప్రజలభూసమస్యలనుపరిష్కరించాలనిజిల్లాకలెక్టర్,బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీకాన్ఫరెన్స్,హాల్ నందుభూభారతిచట్టం,రెవెన్యూ సదస్సులపై సంబంధితఅధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టట్ మాట్లాడుతూ భూభారతిచట్టంఅమలులోభాగంగా,జిల్లాలోనిఇటిక్యాలమండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లుకలెక్టర్,తెలిపారు.భూభారతిచట్టంఅమలురెవెన్యూసదస్సులలో భూమిసమస్యలను ప్రజలుపరిష్కరించుకునేందుకుగానుఇటిక్యాల మండలం లోని గ్రామాల వారీగా తేదీలను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. అందులో భాగంగానే 05.మే.2025 న గోపల్ దిన్నె,06న వావిలాల, 07న పెద్ద దిన్నె, 08న సాతర్ల, 09న ఎం.ఆర్. చెరువు, 12న షాబాద్, 13న ఇటిక్యాల,14న చాగాపురం,15నమునగాల,16నఉదండాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజలనుండిభూసంబంధితదరఖాస్తులుస్వీకరించడం జరుగుతుందని జిల్లాకలెక్టర్,పేర్కొన్నారుఇటిక్యాల మండలాన్ని పైలట్,ప్రాజెక్ట్,మండలంగాఎంపికచేసిననేపథ్యంలో అక్కడ అవసరమైన సిబ్బంది,టీమ్స్,అవసరమైన పత్రాలు,రిజిస్టర్లు మొదలైనవిముందుగానే సిద్ధంచేయాలని,తహసీల్దార్లకుజిల్లాకలెక్టర్,సూచించారు. ప్రతి గ్రామం వారీగామొత్తంసర్వేవివరాలజాబితానుతయారుచేసి అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సమస్యల కేటగిరీలఆధారంగాపర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భూ సమస్యలపై స్వయంగా దరఖాస్తులు తీసుకోవాలని,ప్రతిదరఖాస్తుసమగ్రంగాపరిశీలించబడేలాతహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ సదస్సుల్లోవచ్చినదరఖాస్తులను ప్రతి రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి,రోజువారీగావాటిని నవీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్,సూచించారు.గ్రామపంచాయతీకార్యదర్శుల సహకారంతో ఈ కార్యక్రమంపై ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతిఒక్కరుఈఅవకాశాన్నివినియోగించుకునేందుకుచర్యలుతీసుకోవాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ఈ కార్యక్రమపు ప్రధాన లక్ష్యమని,అందుకుప్రతిఒక్కరూనిబద్ధతతోపనిచేసివిజయవంతంచేయాలనికలెక్టర్అధికారులనుఆదేశించారు. ఈసమావేశంలోఅదనపుకలెక్టర్,లక్ష్మీనారాయణ,తహసీల్దార్లువీరభద్రప్ప,నరేష్,డిప్యూటీ తహసీల్దార్,నందిని,తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ బోర్డు సవరణ బిల్ పేదముస్లింలకు

# ఎంతో ఉపయోగకరం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:వక్ఫ్ బోర్డు సవరణ బిల్ పేద ముస్లింలకు ఎంతో ఉపయోగకరం అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు.బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ సభాధ్యక్షతన పట్టణంలోని ఓ వేడుకల మందిరంలో వక్ఫ్ సవరణ బిల్లు యొక్క అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పేద ముస్లింలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ బిల్ తో భూకబ్జాదారులకు అడ్డుకట్ట వేసినట్టు అయిందని ముస్లిం పెద్దలు ఆవేదన చెందుతున్నారు తప్ప పేద ముస్లింలకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.కొంతమంది రాజకీయ నాయకులకు భూకబ్జాదారులకు అడ్డుకట్ట వేసినట్లు కావడంతో ఆవేదన చెందుతున్నారు.పేద ముస్లిం మహిళలకు వితంతు పెన్షన్ మరియు ఆస్తిలో హక్కు కల్పించడం జరిగిందన్నారు.ఆస్తుల నుంచి ఆదాయాన్ని విద్య కోసం ఉపాధి కోసం వినియోగించాలని తెలియడం జరిగిందన్నారు.ఇవన్నీ ఓర్చుకోలేకనే ఆందోళన చేస్తున్నారు అన్ని అన్నారు.అదేవిధంగా వక్ఫ్ బోర్డు సవరణలో ప్రతి ఒక్క పేద ముస్లింకు హక్కు కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం తప్ప ప్రభుత్వ ప్రమేయం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేవిఎల్ఎన్ రెడ్డి,విద్యాసాగర్ రెడ్డి,ఆరుట్ల దశమంత రెడ్డి,పట్టణ అధ్యక్షులు అనిల్,నవీన్ రెడ్డి,దేవరాయ ఎల్లయ్య,శానబోయిన మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన రాహుల్ గాంధీ ఆలోచన విధానమే

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ
### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానం దేశానికి దిక్సూచి
### మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్,(మే2) సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి దిక్సూచి గా నిలిచిందని, ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో కులగణన పై ప్రకటన చేసిన తరువాతనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులగణన పై నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు కులగణన పై కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి అనుకూలంగా కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఎఐసిసి నాయకులు , పార్లమెంటు లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని హామి ఇచ్చారని, ఆ హామి మేరకు తెలంగాణ రాష్ట్రములో కులగణన చేసి బిసీలకు 42% రిజర్వేషన్లను అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కరీముల్లా బేగ్, మాజీ కౌన్సిల్లర్లు పోలగాని బాలు గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, గండూరి రమేష్, చిరివేళ్ళ శబరి, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చందా దాసు, బైరు శ్రీనివాస్, సాజిద్ నీడ్స్, పందిరి మల్లేశ్ , ఊట్కూరి దివ్య , గద్దల శిరీష, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ కు అదనపు కోర్ట్ మంజూరు...

తెలంగాణరాష్ట్రంఆవిర్భావంతర్వాతఏర్పాటుఅయిననూతనజిల్లాల్లోప్రజలకుసత్వరన్యాయముఅందించాలనిన్యాయవ్యవస్థలోనూతనకోర్టులుఏర్పాటుచేయడంజరుగుతుంది.అందులోభాగంగావివిధజిల్లోఅదనపుకోర్ట్,లుఏర్పాటుచేయడంజరిగింది.అలంపూర్లోఅదనపుఏర్పాటుకొరకుఅలంపూర్,మాజీఎమ్మెల్యే, ఎ ఐ సిసికార్యదర్శిసంపత్,



కుమార్,నుకలిసిఅలంపూర్ కోర్టులలో కేసుల సంఖ్య పెరిగి పోవడంతో ప్రజలకుసత్వరన్యాయం అందడం లేదని బార్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు సురేష్,కుమార్వివరించడం జరిగింది.సంపత్ కుమార్,స్పందించిఅదనపు కోర్టు ఏర్పాటు ఆవశ్యకత గురుంచి న్యాయశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికివివరించిఅలంపూర్లో అదనపు ఏర్పాటుకు కృషి చేసిన సంపత్ కుమార్ కి అలంపూర్ సీనియర్ న్యాయవాది సురేష్,కుమార్,రాజేశ్వరి, యాకోబు,చిన్నకిషన్ రావు తదితరులు ధన్యవాదాలుతెలియజేసారు.

## దేశానికి తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలిచింది..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతుందని అభిప్రాయపడ్డారు.. రాహుల్ గాంధీ పార్లమెంట్ లొ ప్రదాన ప్రతిపక్ష నేతగా బలంగా ఉన్నాడు కాబట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు.. దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తోలి రాష్ట్రం తెలంగాణ అని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టింది అని గుర్తు చేశారు.. సాధారణ జన గణనతో పాటు కుల వారిగా గణాంకాలను సేకరించాలనే నిర్ణయం హర్షించదగిన విషయమని అన్నారు



# భారీవర్షానికి కూలిన

# ఇల్లు,తృటిలో తప్పిన ప్రమాదం.

ప్రజా గొంతుక/కేసముద్రం/ మే/ 2గురువారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షానికి కేసముద్రం మండల కేంద్రంలోని చైతన్య నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నర్రస్వప్న ప్రవీణ్ లు ఇటీవలే నిర్మించుకున్న ఇల్లు రేకులు ఎగిరిపోయి. గోడలు పగుల్లు వచ్చి సుమారు మూడు నాలుగు లక్షల నష్టం వాటిల్లిందని ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంతో పాటు తొమ్మిది రోజుల బాబు సైతం ఉండగా ఒక్కసారిగా వచ్చిన భారీ వర్షానికి ఈదురు గాలులకు బయబ్రాంతులకు గురై తాము రాత్రి నుండి బిక్కుబిక్కు మంటూ ఉన్నామని ఒకవేళ పైకప్పు మీదపడి ఉంటే చెప్పటానికి వీలులేని ప్రాణ నష్టం సంబవించేదని, రోజు కాయ కష్టం చేసుకొని బ్రతుకుతున్న వారికి ఒక్కసారిగా గూడు చెదరడంతో గుండె పగిలినంత వరంగా పసికందును పట్టుకొని ఆరుబయట ఉయ్యాల కట్టవలసి వచ్చిన పరిస్థితి ఏర్పడింది.ప్రకృతి విపత్తు క్రింద ప్రభుత్వం తమను ఆదుకోవాలని . ప్రభుత్వం ఇచ్చేటువంటి ఇందిరమ్మ ఇళ్లలో చోటు కనిపించి ఆదుకోవాలని. కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తెలిపిన నర్రస్వప్న ప్రవీణ్ దంపతులు.

# పిడుగుపాటుతో

# పాడి పశువులు మృతి




ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం :జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో సాయంత్రం సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పాటుకు యాట నాగరాజు అనే రైతుకు చెందిన రెండు పాడి పశువులు మృతి చెందాయి. పాడి పశువులను చూసి బాధిత రైతు కన్నీరు మున్నీరయ్యాడు. సుమారు లక్ష యాభై వేల రూపాయల నష్టం జరిగినట్టు వాపోయాడు. ఆర్థికంగా రైతు కుటుంబానికి బాసటగా నిలిచిన పాడిపశువులు మృతి చెందడం ఎంతో దురదృష్టకరమని, ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా స్థానిక రైతులు కోరారు.

# దేశవ్యాప్త కులగణన

# రాహూల్ గాంధీ ఘనతే.....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలందేశవ్యాప్త కులగణన రాహూల్ గాంధీ ఘనతే అని బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగననకు అంగీకారం తెలిపిందని కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా బీసీ కులగణన పట్ల రాహుల్ గాంధీ,సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.